



## సివిల్స్ కోసం వెళ్లి ఎన్నికల బరిలోకి
### ఈశాన్య ఢిల్లీలో తెలంగాణ యువకుడి పోటీ

న్యూఢిల్లీ: తెలంగాణకు చెందిన ఓ యువకుడు దేశ రాజధాని ఢిల్లీలో లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచారు. హైదరాబాద్‌లోని అల్వాల్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన తాటికొండ రవికిరణ్ తిలక్(31).. ఎంబీఏ పూర్తి చేసిన తర్వాత సివిల్స్ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఢిల్లీ వెళ్లారు. ముఖర్జీనగర్‌లో నివాసముంటూ చదువుకుంటున్నారు. ఢిల్లీలో తీవ్రమైన కాలుష్యం, మౌలిక వసతుల సమస్యలను చూసిన రవికిరణ్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈశాన్య ఢిల్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయనకు ఎన్నికల సంఘం బ్యాట్ గుర్తు కేటాయించింది. తన స్నేహితుల సహకారంతో ఆయన ప్రచారం సైతం నిర్వహించారు. ఈ స్థానానికి శనివారం పోలింగ్ జరగనుంది.






**Form C-1**

**Declaration about criminal cases**

(As per the judgment Dt. 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **RAKESH ANUGULA**
H.No. 2-8-345/2, NGO's Colony,
Beside Balayya Hotel,
Hanumakonda-506009.

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**
Name of election : **BY ELECTION TO TSLC**
Name of Constituency : **WARANGAL-KHAMMAM-NALGONDA GRADUATES' CONSTITUENCY**

I, **RAKESH ANUGULA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | IIIrd Addl. JFCM, Hanu-makonda | Cr. No. 512/2023 | Summons | Sec. 143, 147, 148, 452, 535 R/w 149 of IPC Allegation of forming un-lawful assembly with an in-tention to house trespass and assault to deter a public ser-vant from discharg-ing of his duty |
| 2) | Principal JFCM, Hanu-makonda | Cr. No. 258/2018 | Summons | Sec. 188 of IPC Allegation of dis-obedience to an order lawfully prom-ulgated by a public servant |
| 3) | Judl. First Class Magis-trate, Huzur Nagar | Cr. No. 20/2021 | Summons | Sec. 143, 144, 147, 148, 323 R/w 149 IPC Allegation of forming un-lawful assembly with an in-tention to causing hurt to deter a public servant from de-scharging of his duty |
| 4) | Not Applicable | Cr. No. 6/2022 | Summons | Sec. 153, 500, 505(2) & 506 of IPC Allegation of defamation making false statement, ru-mour etc., circulated with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation |
| 5) | Not Applicable | Cr. No. 1/2021 | Summons | Sec. 341, 447, 143, R/w 149 of IPC Alle-gation of forming un-lawful assembly, and cunducted dharna in front of KMC and obstructed em-ployee in entering into KMC, Warangal |
| 6) | IIIrd Addl. JFCM, Karimnagar | Cr. No. 7/2022 | Summons | Sec. 188 IPC and Sec. 51 (B) of Disas-ter Management Act. Allegation of disobe-dience to an order lawful promulgated by a public servant and refuse to com-ply with any direc-tion given by or on behalf of the Central Government |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Junior civil court Warangal-I | U/S 143, 149, 188, 341, 504, 506 Alle-gation of defama-tion, making false statement, rumor etc., circulation with intend to cause mutiny or offence against the public peace and criminal intimidation | Rs. 1500/- Fine Imposed and paid |

Sd/-
**RAKESH ANUGULA**


# పూర్వాంచల్‌పై పట్టు ఎవరిది?

- ఆరో దశలో యూపీలోని 14 స్థానాలకు పోలింగ్
- గత ఎన్నికల్లో 9 సీట్లు కైవసం చేసుకున్న బీజేపీ
- ఉమ్మడి పోరుతో గట్టి పోటీ ఇచ్చిన ఎస్పీ-బీఎస్పీ
- ఈసారి త్రిముఖ పోరులో లాభమెవరికో?

లక్నో, మే 23: దేశంలోనే ఎక్కువ లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సమరం దాదాపుగా తుది అంకానికి చేరింది. ఇప్పటికే రాష్ట్రంలో ఐదు విడతల్లో 53 స్థానాలకు పోలింగ్ ముగియగా మరో 27 స్థానాలకు ఆరు, ఏడో దశల్లో పోలింగ్ జరగాల్సి ఉంది. మే 25 నాడు ఆరో దశలో భాగంగా 14 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

పూర్వాంచల్ ప్రాంతంలోని సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫూల్‌పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, దొమరియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజాంగఢ్, జాన్‌పూర్, మచ్చిలీషహర్, బదో హి స్థానాలకు ఈ విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే పూర్వాంచల్‌లో భిన్నమైన రాజకీయ పరిస్థితులు, కుల సమీకరణాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.




**ఎస్పీలో ఉత్సాహం నింపిన అసెంబ్లీ ఎన్నికలు**

2022 అసెంబ్లీ ఎన్నికల్లో పూర్వాంచల్‌లో సమాజ్‌వాదీ పార్టీ మంచి ఫలితాలను సాధించింది. ఆరో దశలో ఎన్నికలు జరుగుతున్న 14 లోక్‌సభ స్థానాల పరిధిలో 70 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. వీటిల్లో ఎస్పీ ఏకంగా 34 స్థానాలను గెలుచుకొని బీజేపీకి బలమైన పోటీ ఇచ్చింది. ముఖ్యంగా అంబేద్కర్‌నగర్, లాల్‌గంజ్, ఆజంగఢ్ లోక్‌సభ నియోజకవర్గాల్లోని అన్ని అసెంబ్లీ స్థానాలను సమాజ్‌వాదీ గెలుచుకొని క్లీన్‌స్వీప్ చేసింది. అసెంబ్లీ ఫలితాలు ఇచ్చిన ఉత్సాహంతో ఈసారి పూర్వాంచల్‌లోని మెజారిటీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోవాలని ఎస్పీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ముఖ్యంగా, ఆజంగఢ్ నియోజకవర్గాన్ని ఎస్పీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 2019లో ఈ నియోజకవర్గం నుంచి అఖిలేశ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, 2022 ఉపఎన్నికలో మాత్రం ఎస్పీ అభ్యర్థిని బీజేపీ ఇక్కడ స్వల్ప మెజారిటీతో ఓడించింది. దీంతో మరోసారి తమ కంచుకోటను గెలుచుకోవాలని ఎస్పీ కంకణం కట్టుకుంది. సమాజ్‌వాదీ పార్టీకి సంప్రదాయ ఓటుబ్యాంకుగా ఉన్న యాదవ, ముస్లిం ఓట్లను పదిలపరుచుకొని దళిత, ఓబీసీ ఓట్లను ఆకర్షిస్తే ఇక్కడ గెలుపు సులభమే అని ఆ పార్టీ లెక్కలు వేసుకుంటున్నది.

**బీజేపీకి గడ్డు పరిస్థితులే**

2019 లోక్‌సభ ఎన్నికల్లో పూర్వాంచల్‌లో బీజేపీకి ఆశించిన ఫలితాలు దక్కలేదు. ఎస్పీ - బీఎస్పీ కూటమి ఇక్కడ బీజేపీకి గట్టి పోటీ ఇచ్చాయి. ఆ ఎన్నికల్లో యూపీ మొత్తంలో బీజేపీ కేవలం 16 స్థానాల్లోనే ఓడిపోగా, వీటిల్లో ఐదు స్థానాలు ఇప్పుడు ఆరో విడతలో పోలింగ్ జరుగుతున్న 14 స్థానాల్లోనివే. ఈ 14 నియోజకవర్గాల్లో బీజేపీ తొమ్మిది, బీఎస్పీ మూడు, ఎస్పీ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. మచ్చిలీషహర్ స్థానాన్ని కేవలం 181 ఓట్లతో బీజేపీ గెలుచుకుంది. ఈసారి పూర్వాంచల్‌లో సత్తా చాటాలని బీజేపీ భావిస్తున్నది. ముఖ్యంగా ఇక్కడ గెలుపోటములను నిర్ణయించే ఓబీసీ ఓట్లపై బీజేపీ ఆశలు పెట్టుకుంది. స్వామి ప్రసాద్ మౌర్య, అప్నాదళ్(ఎస్) అధినేత్రి అనుప్రియా పటేల్ వంటి ఓబీసీ నేతల ద్వారా ఆ వర్గాల ఓట్లను ఆకర్షించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నది.

**బీఎస్పీ ఆశలన్నీ ఇక్కడే**

గత లోక్‌సభ ఎన్నికల్లో పూర్వాంచల్‌లో బీఎస్పీ కొంత మెరుగైన ఫలితాలనే సాధించింది. ఆరో దశలో పోలింగ్ జరుగుతున్న 14 స్థానాల్లో బీఎస్పీ 10 స్థానాల్లో పోటీ చేసి 3 స్థానాలను గెలుచుకుంది. మరో రెండు స్థానాలను స్వల్ప తేడాతో కోల్పోయింది. బీఎస్పీకి ఇక్కడ బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కూడా పూర్వాంచల్‌పై చాలా ఆశలు పెట్టుకుంది. ముఖ్యంగా, దొమరియాగంజ్‌లో ఖ్వాజా షంషుద్దిన్, జాన్‌పూర్‌లో శ్రీకళారెడ్డి బీఎస్పీ తరపున బీజేపీకి గట్టి పోటీ ఇస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఎస్పీ - బీఎస్పీ పొత్తు వల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలలేదు. ఓబీసీ ఓట్లను కూడా ఈ కూటమి బాగా ఆకర్షించింది. ఈసారి బీఎస్పీ విడిగా పోటీ చేస్తుండగా, కాంగ్రెస్‌తో కలిసి ఎస్పీ బరిలో ఉంది. దీంతో ఇక్కడ నెలకొన్న త్రిముఖ పోటీ తమకే మేలు చేస్తుందని బీజేపీ భావిస్తున్నది.

# ఏ బూత్‌లో ఎన్ని ఓట్లు పోలయ్యాయో చెప్పలేం

- ఈ వివరాలు బహిర్గతం చేస్తే గందరగోళం
- సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం అఫిడవిట్

న్యూఢిల్లీ, మే 23: ఫామ్ 17సీ ఆధారంగా ఏయే పోలింగ్ కేంద్రంలో ఎన్ని ఓట్లు పోలయ్యాయి అనే వివరాలు బయటకు వెల్లడించడం ద్వారా ఓటర్లలో గందరగోళం నెలకొనే అవకాశం ఉందని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఫామ్ 17సీని నిబంధల ప్రకారం పోలింగ్ ఏజెంట్‌కు మాత్రమే ఇవ్వాలని, ఇతరులకు ఇవ్వడానికి, బహిర్గతం చేయడానికి నిబంధనలు ఒప్పుకోవని పేర్కొన్నది. తుది పోలింగ్ శాతం వెల్లడించడంలో ఈసీఐ ఆలస్యం చేస్తున్నదని, నియోజకవర్గాలవారీగా ఎన్ని ఓట్లు పోలయ్యాయి అనే విషయాన్ని ప్రకటించడం లేదని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలింగ్ ముగిసిన 48 గంటల్లో పోలింగ్ కేంద్రాలవారీగా పోలైన ఓట్ల సంఖ్యతో సహా తుది డాటాను ప్రకటించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్(ఏడీఆర్) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను గత వారం విచారించిన కోర్టు.. స్పందనను తెలియజేయాల్సిందిగా ఈసీని ఆదేశించింది. దీంతో బుధవారం సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఫామ్ 17సీని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే దానిని మార్ఫింగ్ చేసే అవకాశం ఉంటుందని, ఇది పోలింగ్ డాటాపై నమ్మకాన్ని పోగొట్టే ప్రమాదం ఉందని, అసౌకర్యానికి కారణమవుతుందని ఈసీ పేర్కొన్నది. కాగా, పోలింగ్ బూత్‌లవారీగా పోలైన ఓట్ల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టడానికి నిరాకరిస్తున్న ఎన్నికల సంఘం తీరే రాజకీయ పార్టీలకు అనుమానాలకు తావిస్తున్నదని, ఏదో దాస్తున్నట్టుగా అనిపిస్తున్నదని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ పేర్కొన్నారు. పోలైన ఓట్ల పూర్తి డాటాను ఈసీ నిస్సిగ్గుగా దాచి పెడుతున్నదని తృణమూల్ ఎంపీ సాకేత్ గోఖలే ఆరోపించారు.

# ఏడుగురు నక్సల్స్ మృతి

- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్
- బస్తర్ రేంజ్‌లో ఇప్పటివరకు 112 మంది నక్సల్స్ మృతి

కొత్తగూడెం క్రైం, మే 23: దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్-నారాయణపూర్ జిల్లాల సరిహద్దుల్లో గురువారం చోటు చేసుకుంది. నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మడ్ పరిధిలోని ఓర్చా అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నట్టు పోలీస్ అధికారులకు సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్-బీజాపూర్-దంతేవాడ జిల్లాలకు చెందిన డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, ఐటీబీపీ, బస్తర్ ఫైటర్స్ భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి భద్రతా దళాలపైకి కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగాయి. సుమారు 60 మంది సాయుధ మావోయిస్టులు ఉన్నట్లు పసిగట్టిన జవాన్లు పరిసరాలను వ్యూహాత్మకంగా చుట్టుముట్టి దాడులు నిర్వహించారు. మావోయిస్టులు వారి ధాటికి తాళలేక కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గం మీదుగా పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనా స్థలం నుంచి ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు ఏడు తుపాకులు, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, ఆయుధ, వస్తు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో కొందరు మావోయిస్టులకు గాయాలైనట్లు ఎస్పీ వెల్లడించారు. వీరంతా మావోయిస్టు పార్టీ 5వ కంపెనీకి చెందిన నక్సలైట్లుగా గుర్తించారు. వీరిలో పెద్ద మొత్తంలో రివార్డు ఉన్న మావోయిస్టు నాయకులు ఉన్నారని, వారిని గుర్తించే పనిలో ఉన్నట్లు ఎస్పీ ప్రభాత్‌కుమార్ వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ రేంజ్ పరిధిలో సెర్చింగ్ ఆపరేషన్స్‌లో భాగంగా జరిగిన ఎదురుకాల్పుల్లో 112 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఘటనతో అబూజ్‌మడ్ ప్రాంతాన్ని భద్రతా బలగాలు పెద్ద ఎత్తున చుట్టుముట్టి గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి.

# ఐఐటీల్లోనూ ఉద్యోగ సంక్షోభం

**38% మంది విద్యార్థులకు నో ప్లేస్‌మెంట్**

- మొత్తం 23 ఐఐటీల్లోనూ ఇదే పరిస్థితి
- ఆర్టీఐ పిటిషన్‌లో వెలుగుచూసిన నిజాలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): దేశంలో నెలకొన్న ఉద్యోగ సంక్షోభం సెగ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా పేర్కొనే ఐఐటీలనూ తాకింది. ఐఐటీల్లో విద్యనభ్యసించిన 38 శాతం మంది విద్యార్థులకు ఈ ఏడాది ఇంకా ప్లేస్‌మెంట్ లభించలేదు. ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్‌సింగ్ ఆర్టీఐ ద్వారా సేకరించిన ఈ వివరాలను సోషల్‌మీడియాలో వెల్లడించారు.

| | మొత్తం 23 ఐఐటీల్లో.. | పాత 9 ఐఐటీల్లో.. | కొత్త 14 ఐఐటీల్లో.. |
|---|---|---|---|
| ఈ ఏడాది ప్లేస్‌మెంట్ కోసం రిజిస్టరైన విద్యార్థులు | 21,500 | 16,360 | 5,140 |
| ఉద్యోగాలు లభించినవారు | 13,410 | 10,310 | 3,100 |
| ప్లేస్‌మెంట్ లభించనివారు | 8,090 (37.62 శాతం) | 6,050 (36.89 శాతం) | 2,040 (40 శాతం) |



## బహిరంగంగా దూషిస్తేనే
# ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తింపు

**అలహాబాద్ హైకోర్టు తీర్పు**

ప్రయాగ్‌రాజ్: ఒక వ్యక్తిని బహిరంగంగా అవమానించడం, బెదిరించడం లేదా కించపరచడం చేస్తేనే ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం వర్తిస్తుందని అలహాబాద్ హైకోర్టు చెప్పింది. ఏడుగురు వ్యక్తులు తన ఇంటికి వచ్చి, తనపైనా, తన కుటుంబసభ్యులపైనా దాడి చేసి, కులం పేరుతో దూషించారని ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదుచేశారు. వారిపై ఐపీసీ, ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సెక్షన్ 3(1)(ఆర్) ప్రకారం 2017 నవంబరులో కేసు నమోదైంది. దీనిపై నిందితుల్లో ముగ్గురు హైకోర్టును ఆశ్రయించారు. ఫిర్యాదుదారు ఇంట్లో ఈ ఆరోపిత నేరం జరిగిందని, ఆయన ఇల్లు బహిరంగ ప్రదేశం కాదని, ప్రజలు చూసే ప్రదేశం కాదని, అందువల్ల ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదని వాదనలు వినిపించారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ.. బహిరంగంగా ఈ నేరం జరగలేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సెక్షన్ 3(1)(ఆర్) వర్తించదని ఈ నెల 10న తీర్పు చెప్పింది.

# బంగాళాఖాతంలో రెమల్ తుఫాన్

**ఆదివారం నాటికి బెంగాల్‌ను తాకొచ్చు: ఐఎండీ**

న్యూఢిల్లీ, మే 23: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం మరింత బలపడుతున్నదని, ఆదివారం సాయంత్రానికి తీవ్ర తుఫాన్‌గా మారి పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీర ప్రాంతాలను తాకుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. మే 26-27 తేదీల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, మిజోరాం, త్రిపుర, దక్షిణ మణిపూర్ కోస్తా జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫానును 'రెమల్' అని పిలుస్తున్నారు. 'మధ్య బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనం శనివారం నాటికి తుఫాన్‌గా మారుతుంది. ఇది మరింత బలపడి ఆదివారం సాయంత్రానికి తీవ్ర తుఫాన్‌గా మారుతుంది' అని ఐఎండీ తెలిపింది. తుఫాన్ కారణంగా తీర ప్రాంతంలో గంటకు 102 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని ఐఎండీ సైంటిస్టు మోనికశర్మ చెప్పారు. మే 27 వరకు బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని, సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులు తిరిగి తీరప్రాంతానికి చేరుకోవాలని మత్స్యకారులకు సూచించారు.

# నా సహనాన్ని పరీక్షించొద్దు

**ప్రజ్వల్‌కు దేవెగౌడ హెచ్చరిక**

బెంగళూరు, మే 23: ప్రజ్వల్ రేవణ్ణపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల వ్యవహారం మాజీ ప్రధాని దేవెగౌడ కుటుంబానికి పెద్ద తలనొప్పిగా మారింది. దౌత్య పాస్‌పోర్ట్‌పై విదేశాలకు పారిపోయిన మనుమడు ప్రజ్వల్‌కు దేవెగౌడ హెచ్చరిక జారీచేశారు. తన సహనాన్ని పరీక్షించొద్దని, భారత్‌కు వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోవాలని స్పష్టంచేశారు. తన మాటల్ని లెక్కచేయక పోతే తనతోపాటు కుటుంబ సభ్యులందరి ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. గురువారం ఆయన ఈమేరకు 'ఎక్స్'లో ఓ లేఖను పోస్ట్ చేశారు.

## లోక్‌సభ బరిలో 8,360 మంది

*న్యూఢిల్లీ: ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 8,360 మంది పోటీ చేస్తున్నారని ఎన్నికల సంఘం తెలిపింది. అధికారిక వివరాల ప్రకారం.. 1996 ఎన్నికల తర్వాత ఈ ఎన్నికల్లోనే ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 1996 లోక్‌సభ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 13,952 మంది అభ్యర్థులు పోటీ చేశారు. 2019 ఎన్నికల్లో 8,039 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, ఈ ఎన్నికల్లో 8,360మంది పోటీలో ఉన్నారు.*

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు


**దక్షిణ మధ్య రైల్వే**

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**బహిరంగ ఇ-టెండరు ప్రకటన నంబర్లు C/E.29/Elec/M/SC/05/PA/OT/2024-25, తేది: 21.05.2024**

దిగువ తెలిపిన పని కొరకు భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారు 12.06.2024న 15.00 గం.ల వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

1. ఇ-టెండరు నం.: ఇ-టెండరు నం.: **C/E.29/Elec/M/SC/05/PA/OT/2024-25**. ఇ టెండరు నం. E-M-SC-05-OT-2024-25, **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ - అమృత్ భారత్ స్టేషన్ పథకానికి సంబంధించి వివిధ స్టేషన్ల వద్ద (ZN, YDD, MDR, PDPL, ZB & BMT స్టేషన్ల వద్ద ప్రతీది 2 నంబర్లు) ప్యాసెంజర్ లిఫ్టుల (మొత్తం 12 నంబర్లు) యొక్క సరఫరా మరియు స్థాపన. **టెండరు విలువ:** రూ. 34902134.00, **బయానా:** రూ. 324500.00, CTF: రూ. 0.00. **పూర్తిచేయు కాలం:** 9 నెలలు.

సీనియర్ డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజినీర్,(M), సికింద్రాబాద్

A0616

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**